నేటిధాత్రి
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
Friday 31-5-2024 Pages : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 45 Rs 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

# Dealing corruption with Iron Hand





Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



- Building of corruption free Telangana
- Determination to create Ideal Telangana
- Corruption officials gradually being eliminated
- Previous Government indifferent towards the complaints agains corrupt officials.
- No action taken even vigilance inquiries conducted
- No stopping force was there to prevent freedom of Government officials
- This caused corruption raised to peak level
- Now in every department elimination process is in full swing
- Revanth government concentrated on various departments
- Stern actions on corrupted officials
- State wise attacks on hotels and hospitals are being continued
- The number of fake doctors are being recognised
- Fear phobia among corrupt officials







HYDERABAD, NETIDHATHRI :

Corruption is like virus. Squeezing the society is its nature. Every virus has medicine to cure but no medicine is available for this corruption virus. Since Independence there has been wide range of discussions on this corruption but nobody tried to stop the spreading of this virus everywhere. In every election, the first thing that rose by all political parties is corruption and gives strong assurance to prevent it. Unfortunately after coming to power they forget about this prime assurance given to people and routinely continue their activities looking indifferent towards corruption that squeezing the society. So it has been become a habit to all political parties speaking against corruption. People also habituated to such type of false assurances of political parties. Fortunately Revanth Government resort to implement its assurance given against corruption. Really it remains a great effort of the government in the fight against corruption.

For the first time Revanth Reddy has been putting his steps forward to make Telangana society free from corruption. Now he is implementing the action plan that prepared in meticulous manner. As per this plan he has been eliminating the officials in time bound manner who are involved in corruption practises. This type action never had taken by either Government in United Andhra Pradesh or Telangana. KCR government took no steps against those officials are facing allegations.



# Dealing corruption with Iron Hand





Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



Those who had made complaints against corrupt officials faced problems but no corrupt official faced action against their doings. KCR government brought 317 G.O. which made the teachers here and there, which made the children to suffer. Really speaking teachers won't have any other ways to earn except their salary. So almost every teacher remains to stay near to the place of their posting and used to continue their life. KCR government have made transfer teachers which caused their lives to disrupt beyond control. While acting against such teachers KCR government used to act in favour of those corrupt officials in other departments. This indifferent attitude of government facilitated those officials to remain in same place for ten years or above. Such officials who fixed in one place for longer period continued their corrupt practices in uninterrupted manner and continued to accumulate properties whatever they like. Even an official at Mandal level also earned properties worth in crores of rupees. The corruption reached to a level that, to count the amount that earned by official required counting machine. Some officials belong to particular departments wanted to join in politics to test their fortune! They even ready themselves to spent hundreds of crores in politics. How this has been possible for them, to dare enough to spend such huge amounts of money? Who can answer such questions? Now the new Congress Government came under the leadership of Revanth Reddy. Now it resorted to make farming against corruption. As a part of this the Government has been identifying those officials who indulged in corrupt practices and began its efforts to eliminate them. Now ACB officials entered into the field and continue to catch corrupt officials in red hand. With these acts the real face of those officials now is being exposed. Their accumulated properties being confiscated and they had been sent to jails. Some such officials who came out of jail, it is learnt that continuing their efforts to get reappointed in their old posts.

In such a short period after coming to power, caught such corrupt officials means, we must understand the dedication of Revant Government in favour of people. These acts show how Revanth Reddy has been struggling to do something in favour of state people. Even number of Chief Ministers in previous government assured to take action against such officials but in later they remain in indifferent towards taking such steps. Now the Revanth Government not only concentrated on Government officials but also those belong to private sector also. In the name of business those who are indulging in malpractices are now facing continuous fear against stern action from the government. In this process of eliminating the corruption, government started its actions against those hotels not practicing healthy norms. With the action of Revanth Reddy Government now it has been exposed the real face of those big and reputed hotels, where food items are not according to the standards fixed by the government. It is real to say that sometimes the street food remains better when we compare the food quality standards with big hotels. So government acting aggressively against such hotels those are in negligent towards following the safety standards. At the same time medical department also filled with corrupt people and fake doctors those are playing with the lives of the people. Since ten years KCR government never concentrated on such fake doctors and those hospitals rising like mushrooms. District medical officers gave permissions in indiscriminate manner to the hospitals whatever they like. They never verified those certificates produced by such hospitals if they are fake or genuine. This led those who even not passed SSC continued their practices by keeping the MBBS doctor boards.


Such fake 'Shankardadas' have not opened their hospitals at remote places. They directly opened at Hyderabad the state capital city and continue their practice without any fear. Now Revanth Reddy government began its stern actions against such fake doctors and hospitals. Looking at the actions taken by Revanth Government people began to realise in favour of Revanth Reddy. They are treating the Chief Minister as true leader who dedicated to his assurances. If Chief Minister continues his efforts like this, he will remain in the history of Telangana as real statesman. Now people require quality food items without any adulteration. Govenment shall have to take steps to provide quality medical facilities to the people and make the officials to serve people without asking for bribes. Government officials are there for the service of the people. People have the right to demand service from them. Unfortunately officials reversed this and continue to squeeze the people for bribes. Even now Govenment resort to take stern actions, some officials continue their attitude without having any fear to catch behind in red handed. This shows how this 'bribes' turned like a cancer to the society. Most of the officials are in the attitude of collecting as much of money as when they remain in a particular post. Unfortunately they have in the feeling that once this chance misses, they may not get this opportunity to accumulate properties. Those who had caught in behind on previous occasions, again have been continuing in their previous posts. Now Deputy Taisildar belongs to Kottagudem-Bhadrachalam district still being continued at that same place even after accepting bribes from farmers in the year 2017. After some time he again joined in his post. Without offering bribe it might have not possible for him to rejoin in his previous post. It requires for the government to remove such officials who caught in red handed taking bribe. This is only the deserved punishment for them.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్కర్షయిన వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శుక్రవారం 31-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 52 రూ।। 6.00




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive

# ‘వె(వే)స్ట్’ అయిపోయింది!
# ‘ఈస్ట్’కొచ్చింది!!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- అసలు రియల్ గుట్టు...ఆంధ్రా, తెలంగాణల మధ్య చెరగనున్న హద్దు.
- తెలంగాణ మీద పెత్తనానికి ఈస్ట్ తొలిపొద్దు.
- వెస్ట్ పెరిగేందుకేమీ లేదా!

- ఎక్కడైనా ఈస్ట్ నుంచి వెస్ట్ కెళ్తారు.
- ఇక్కడ వెస్ట్ నుంచి ఈస్టుకెందుకొస్తున్నారు.
- ఇంతకాలం ఈస్ట్ ఎందుకు పనికి రాలేదు.
- ఇప్పటికిప్పుడు ఈస్ట్‌పై తొందరేమొచ్చింది!
- **వెస్ట్ లో స్థలాలు లేవా!**
- ఆంధ్రా పెత్తందారుల చేతికి పని పడింది.
- పదేళ్ళు అనుకూలించని కాలం ఇప్పుడు చేతికొచ్చింది.
- మళ్ళీ రియల్‌కు రెక్కలు తొడిగే కాలమొచ్చింది.
- సామాన్యుడి జేబుకు చిల్లుపడే తరుణం రానే వచ్చింది.
- వెస్ట్‌లో కొన్న వాడి ఖర్మ కాలింది.
- అమ్ముకున్న వాడి పంట పండింది.
- అక్కడ కొనే దిక్కులేదు...అమ్ముకునే అవకాశం లేదు.
- వ్యాపారం ఆగడం పెద్దలకిష్టం లేదు.
- ఈస్టునుంచి మొదలుపెడితే పోయేదేమీ లేదు.
- లాభమెంతొచ్చినా ఇప్పటికి ఫరవాలేదు.
- ముందు ముందు బండి సాగేందుకు దిగులు లేదు.
- రెండు రాష్ట్రాల మధ్య దూరం తగ్గితే చాలు.
- ఏనాటికైనా కలవాలంటే ఈ పునాదులే మేలు.

హైదరాబాద్, నేటిధాత్రి :
ఆంధ్రా వాళ్ల ఆలోచనలు ఆరు తరాల ముందే పరుగులు పెడతాయని అంటారు. ఇది చాలా మందికి తెలియని విషయం.

10 లో

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి

వసంతాల అక్షరోద్యమం · 20 YEARS ANNIVERSARY

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

## 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శుక్రవారం 31-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 52 రూ॥ 6.00







## తెలంగాణ రాజముద్ర విడుదల వాయిదా

- మార్పులతో కొత్త లోగో తయారు చేసిన ప్రభుత్వం
- 2న విడుదల చేసేందుకు ఏర్పాట్లు
- చివరి నిముషంలో వాయిదా వేస్తూ ప్రకటన
- హడావిడి నిర్ణయం తీసుకోరాదని రేవంత్ ఆలోచన

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ కొత్త లోగో అంటే అధికారిక రాజముద్ర ఖరారు అయ్యిందని, దానిని దశమ వార్షికోత్సవంలో విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీనిని ప్రస్తుతానికి వాయిదా వేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పూర్తిగా చర్చించి, తుదిరూపు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. హడావిడి నిర్ణయం తీసుకోరాదన్న ఆలోచనలో ఉన్నారు. లోగో దాదాపు ఖరారయ్యిందని గత 24 గంటలుగా హడావుడి జరిగింది. వరుసగా సిఎం రేవంత్ సమావేశాలు పెట్టి చర్చించారు. అదిగో ఇదిగో రిలీజ్ అంటూ కాంగ్రెస్ నేతల ప్రచార మదావిడి కనిపించింది. ఇక సోషల్ మీడియాలో అయితే ఇదిగో ఇదే ఫైనల్ లోగో అని ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. అయితే.. తెలంగాణ కొత్త రాజముద్ర ఆవిష్కరణ వాయిదా పడింది. తొలుత జూన్- 2 విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 2న కాకుండా మరో రోజున ఈ కార్యక్రమం చేపట్టాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే.. తెలంగాణ గీతం మాత్రమే జూన్ 2నే యధావిధిగా విడుదల

8లో



## రాజముద్రలో చార్మినార్ తొలగింపు

- చార్మినార్ వద్ద..! బీఆర్ఎస్ ఆందోళన
- రేవంత్ సర్కార్ మూర్ఖ నిర్ణయాలని కేటీఆర్ విమర్శ

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో

8లో



## ఉపాధి కూలీకి వెండినాణాలు లభ్యం

- మట్టి తవ్వుతుండగా రాతిపాత్రలో నాణాలు
- సమాచారం తెలుసుకుని స్వాధీనం చేసుకున్న అధికారులు

8లో

## రైలుకిందపడి ఇద్దరు మృత్యువాత

**నల్లగొండ, నేటిధాత్రి :** నల్లగొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గూడ్స్ రైలు కింద పడి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివాహేతర సంబంధమే వీరిని ఆల్మహత్యకు పురిగొలిపిందని అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోఇద్దరు రైలుకింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం దుర్గానగర్ వాసులుగా గుర్తించారు. వివాహేతర సంబంధమే ఆత్మహత్యకు కారణమని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

**హైదరాబాద్, నేటిధాత్రి :** నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంఠ బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యాలను సంరక్షించేందుకు నిరంతరం కృషి చేసే వైద్య సిబ్బందికి నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతున్నదని విమర్శించారు. ప్రతి నెల 1వ తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ఒట్టి డొల్ల అని చెప్పడానికి ఇది మరో నిదర్శనమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు.

'నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధాకరం. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ తదితర 78 విభాగాలలో పనిచేస్తున్న 17,541 మంది జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఆరోగ్యాలను సంరక్షించేందుకు నిరంతరం కృషి చేసే వైద్య సిబ్బందికి నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతున్నది. ప్రతి నెల 1వ తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ఒట్టి డొల్ల అని చెప్పడానికి ఇది మరో నిదర్శనం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 3 నెలల పెండింగ్ జీతంతో పాటు, పీఆర్సీ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.' అని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## రేవంత్ రెడ్డి, అందెశ్రీ మోసం చేశారు

### మ్యూజిక్ డైరెక్టర్ ఎస్వీ మల్లిక్ తేజ ఆవేదన

**హైదరాబాద్, నేటిధాత్రి :** జయ జయహే తెలంగాణ పాటను మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణితో కంపోజ్ చేయించడం పట్ల జగిత్యాలకు చెందిన సంగీత దర్శకుడు ఎస్వీ మల్లిక్ తేజ ఆవేదన వ్యక్తం చేశారు. జయ జయహే పాటకు అర్జెంట్‌గా సంగీతం అందించాలని ఏడాదిన్నర క్రితం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క కోరారని ఆయన తెలిపారు. అప్పుడు అదే రోజు పొద్దున చెబితే..



8లో


## ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

- 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు
- ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా
- జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, నేటిధాత్రి :** ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి

8లో



## ఇండియా కూటమిదే అధికారం

- ఫలితాలు రాగానే 48 గంటల్లో ప్రధానిని తేల్చేస్తాం
- కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ వెల్లడి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :** లోక్ సభ ఎన్నికల్లో ఇండియా నిర్ణయాత్మక తీర్పును పొందుతుందని , 48 గంటల్లోనే ప్రధానిని ఎన్నుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం తెలిపారు. ఇండియా బ్లాక్ గరిష్ఠ సీట్లను పొందగలదని కూడా ఆయన తెలిపారు. ఏడోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఆయన మీడియాతో

8లో

## ఫోన్‌ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ

- కేంద్రానికి విన్నవించిన బీజేపీ నేత
- రాష్ట్రమే సీబీఐ విచారణ కోరాలి
- ఢిల్లీలో బీజేపీ నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయటపడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్

7లో

## ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన



**ఆదిలాబాద్, నేటిధాత్రి :** పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు

- విత్తనాల కోసం మూడోరోజూ రోడ్డెక్కిన రైతులు
- పంజాబ్ చౌక్‌లో ఆందోళనతో ట్రాఫిక్ జామ్
- రైతులకు న్యాయచేస్తామని అధికారుల హామీతో విరమణ

8లో

## కేరళ రాజకీయాల్లో మళ్లీ బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :** కేరళ రాజకీయాల్లో మరోసారి బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. గతంలో రాష్ట్ర

- బంగారం తరలిస్తూ పట్టుబడ్డ శశిథరూర్ సహాయకుడు
- విచారణకు సహకరిస్తానన్న కాంగ్రెస్ ఎంపీ
- ఘటనపై సీరియస్‌గా తీసుకోవాలన్న బీజేపీ

8లో

## తెలంగాణలో మళ్లీ మండుటెండలు

రెండ్రోజుల్లో వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ



8లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
31-05-2024 శుక్రవారం

## రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలో రూ.20లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత

**బండ్లగూడ, డేస్క్, నేటిధాత్రి:**
ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను గుట్టు చప్పుడు కాకుండా తీసుకువచ్చి ఈ వెంట్ నిర్వా హకులతో పాటు ఐటీ ఉద్యోగులకు అమ్మకాలు చేస్తున్న ముఠాను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన తృప్తి ప్రభాకర్ హెూకం(21), మధ్య ప్రదేశ్‌కు చెందిన అనుభవ్ సక్సేనా (24) హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఈవెంట్ నిర్వాహకులకు డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు బండ్లగూడ జాగీర్ సన్‌సిటీ మోర్ సూపర్ మార్కెట్ వద్ద వారిని అదుపులోకి తీసుకుని 270 గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.20లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వారిని విచారించగా చంద్రపూర్ కు చెందిన సాబర్ అనే వ్యక్తి నుంచి కోరియర్ ద్వారా తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు వారు తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు

# నిబంధనలకు నీళ్లు,వాల్టా చట్టానికి తూట్లు

▶▶ పోలీసులకు ఫిర్యాదు చేస్తే స్పందించని పోలీసులు



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడంతో పాటు అక్రమాన్ని సక్రమం చేసుకునే విధంగా వివాదంలో ఉన్న భూమిలో 6 బోర్లు వేసి కోర్టును కూడా తప్పు దోవ పట్టిస్తున్న సంఘటన 1007 సర్వే నంబర్ లో బయటపడింది. వివాదంలో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు వేసిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు.వాల్టా చట్టానికి నిబం ధనలకు తూట్లు పడుతూ అక్ర మంగా బోర్లు వేసినా సంబంధిత అధి కారులు స్పందించడం లేదు.చట్టాన్ని చేతిలోకి తీసుకుని రౌడీ మూకల కను సైగల్లో అక్రమంగా ఒకే చోట ఆరు బోర్లు వేసిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి అవినీతికి నిదర్శనం. నిబంధనల ప్రకారం బోర్లు వేయాలంటే రెవెన్యూ అధికారులచే వాల్టా చట్టం కింద అనుమతి తీసుకో వాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా బోర్లు వేయడం చట్ట విరుద్ధం.కూకట్ పల్లి మండలంలో ని ఖైతలాపూర్ సమీ పంలో గల 1007 సర్వేనెంబర్లో దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు మరి కొందరికి 36 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి గత కొన్ని సంవత్స రాలుగా కోర్టు కేసులో ఉంది. అయితే ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు బిజీబి జీగా ఉండగా అక్రమ దారులు రౌడీల సహకారంతో ఒకే చోట ఆరు బోర్లు వే యడం విశేషం.ఈ విషయమై ఓ వర్గం వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ పోలీసు అధికారులు ఏం మాత్రం సహ కరించడం లేదని తెలుస్తోంది.గత ప్రభుత్వ హాయంలో అవినీతికి మరిగిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వంలో సైతం అక్రమాలు జరిగినప్పటికీ పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడు తుంది.తమ భూమిలో అక్రమంగా ఆరు బోర్లు వేసారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వాటిని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. అయితే పోలీస్ ప్రొటెక్షన్ కోసం రెవెన్యూ అధికారులు ఫిర్యాదుదా రున్ని అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రొటెక్షన్ కోరాల్సిందిగా సూచిం చారు. అక్రమంగా వేసినారు బోర్లను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధి కారులు సుముఖంగా ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం రెవెన్యూ అధికారు లకు సహకరించకపోవడం పోలీసు ారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత ప్రభుత్వంలో అధికా పక్షం వారికి పూర్తి మద్దతు తెలిపిన పోలీసు అధికారులు ప్రస్తుతం ఫిర్యాద చేసినప్పటికీ పట్టించుకోక పోవడం ... ి చూస్తే ఇంకా ఈ రాష్ట్రం లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికా రంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారన్న సందే హం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చసి అక్ర మంగా బోర్లు వేసిన వారిపై చర్యలు తీనుకున్నందుకు ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరుతున్నారు

# మందుబాబుల నిర్లక్ష్యంతో అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం





**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లో బుధవారం సాయంత్రం మందు బాబుల నిర్లక్ష్యం వల్ల అగ్ని ప్రమాదం చోటు చేసుకోని పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్లాంటేషన్ లో మంటలు చెలరేగి పొగలు వస్తున్నాయని జైపూర్ కు చెందిన స్థానికులు కొందరు అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ వాచర్ సాయికిరణ్ కు సమాచారం ఇచ్చారు.ఆ తర్వాత పై అధికారుల ఆదేశాల మేరకు వెంటనే మిగిలిన వాచర్ లను పిలిపించి సంఘటనా స్థలానికి వెళ్లి ఫైర్ బ్లోయర్ ల సహాయంతో మంటలను అర్పివేసి ప్లాంటేషన్ ను, అటవీ ప్రాంతాన్ని అగ్ని ప్రమాదం నుంచి రక్షించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేసిన వాచర్ లు శంకర్ సాయికిరణ్ లను అటవీ అభివృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ జి. సురేష్ కుమార్, డిప్యూటీ రేంజ్ అధికారిణి సాగరిక లు అభినంది%శీ%చారు. వీరు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.అటవీ ప్రాంతంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించిన మైకంలో సిగరెట్ లు తాగి నిర్లక్ష్యంగా పడేయడం వల్లనే ఈ అగ్ని ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని అన్నారు.

## జిల్లెల్ల గ్రామంలో గరిపెల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న బలగం వేణు

**తంగళ్ళపల్లి నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో బలగం సినిమా దర్శకుడు వెల్దండ వేణు గ్రామంలోని గరిపెల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తన మొదటి సినిమా బలగం క్లాప్ ఇదే ఆలయం వద్ద మొదలు పెట్టాననిగుర్తు చేసుకుంటూ గ్రామ ప్రజలందరూ నాకు ఎంతో సహకరించారనిఅందరి గ్రామస్తుల తోముచ్చటిస్తూ తన తీపి గుర్తులు గుర్తు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉడుతల తిరుపతి బొడ్డు శ్రీధర్ రాజు పృధ్వి పరశురాం తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడి కేంద్రంలో పిల్లల పెరుగుదల పై అవగాహన కార్యక్రమం



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కోసుర్ పల్లి చిట్యాల ఫోర్త్ కేంద్రాలను గురువారం రోజున అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతుల బాలింతల గృహ సందర్శనలు చేసి తల్లులకి కుటుంబ సభ్యులందరికీ గర్భవతి దశ నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఇవ్వవలసిన ఆహార పదార్థాలు వ్యక్తిగత శుభ్రత త్రాగే నీరు ప్రతినెల ఆరోగ్య పరీక్షలు టీ కాలు బరువులు తీయించుకోవడం చేయడంవల్ల తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, అలాగే ప్రభుత్వాసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని సూచించి తల్లి పిల్లల బరువులు తీసి గ్రోత్ కార్డులను ఉపయోగించి పిల్లల ఆరోగ్యంగా ఉండడానికి మూడు సూచికల ద్వారా తెలుసుకోవాలని గ్రోత్ కార్డ్స్ పై అవగాహన కల్పించనైనది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుజాత భాగ్యలక్ష్మి తల్లులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి శ్రీ ధర్ బాబు జన్మదిన వేడుకలు




**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ. మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శ్రీధర్ బాబు ఎనలేని కృషి చేశారని, అధికారం చేపట్టాక రాష్ట్ర మంత్రిగా ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటి రంగాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, చల్ల రేణుక, కొరిమిళ్ళ రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల మల్లేష్ గౌడ్, పైడిపల్లి రమేష్, సహదేవ్, లక్ష్మారెడ్డి, కెవి అశోక్, సమ్మయ్య,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నూతన ఫర్టిలైజర్ సీడ్స్ దుకాణాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ లైజర్ సీడ్స్ దుకాణం ప్రారంభించిన ఎంపీపీ పడగల మానస రాజు. తంగళ్ళపల్లి మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన సమనపల్లి వెంకటేష్ అనే యువకుడు నూతన దుకాణాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు మందులు అందించాలని రైతులు చల్లగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారికి గంటలకు సంబంధించి ఎరువులు గాని మందులు గాని అందుబాటులో ఉంచుతూ వారి శ్రేష్క కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ కుర్మా రాజయ్య సవన పెల్లి బాలయ్య భాస్కర్ రెడ్డి పాక్స్ సీఈవో నరేష్ స్థానిక నేతలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

▶▶ జెండా ఆవిష్కరణ చేసిన బందు సాయిలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
2024 మే 30 సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా , మెట్టుకొండ లక్ష్మి జండా ఆవిష్కరణ చేయగా,బందు సాయిలు అధ్యక్షతన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ చరిత్రలో సిఐటియు ఆవిర్భావం ఒక చారిత్రక అవసరఘట్టం. 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో ఆవిర్భవించింది. నేటికీ( 2024 మే 30 ) 54 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. జాతీయ కార్మిక ఉద్యమ నేతలు కామ్రేడ్ బి టి రణ దివే, కామ్రేడ్ పి రామ్మూర్తి తొలి అధ్యక్ష, కార్యదర్శులు. ముఖ్యమంత్రి కామ్రేడ్ జ్యోతిబసు ఉపాధ్యక్షులుగా ఉన్నారు.ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియును దేశవ్యాప్త కార్మిక సంఘంగా స్థాపించి ముందుకు నడిపారు దేశంలో మతోన్మాద కార్పొరేట్ విధానాల సవాల్ నేపథ్యంలో వారి వారసత్వాన్ని మనం మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బృహత్తర బాధ్యత మనపై ఉంది. 2024 మే 30 సిఐడి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని కార్మిక వర్గాన్ని మరింత చైతన్యం చేయాల్సి ఉన్నది. నాటి నుండి నేటి వరకు భారత కార్మికు ఉద్యమానికి పాలకవర్గాల నుండి అనేక సవాలు ఎదురయ్యాయి. వాటిని ఎదిరిస్తూ నేటికీ 22 దేశవ్యాప్త సమ్మెల్లో పోట్లాదిమంది కార్మిక వర్గాన్ని సమీకరిస్తూ కార్మికోద్యమం ముందుకు పోతున్నది. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల పేరిట దాడి. పెట్టుబడుల సేకరణ పేరిట పనుల తగ్గింపు నిబంధనల సడలింపు కార్మిక చట్టాలను సరళం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం. బిజెపి వాజ్పేయి కాలంలో ప్రైవేటీకరణ మరింత వేగం పెట్టుబడుల ఉపసంహరణ కోసం కమిటీ ఏర్పాటు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో 2021 నాటికి కార్పోరేటికరణ దూకుడుగా కొనసాగింది. ఎయిర్ ఇండియా బాల్కో సిఎంసి హిందుస్థాన్ జింకు హెచ్టిఎల్ మారుతి ఉద్యోగుల లిమిటెడ్ హిందుస్థాన్ యూనివర్స్, బిఎస్ఎన్ఎల్ ఇండియన్ పెట్రోల్ కెమికల్స్ ఐడిఎఫ్సి లాంటి అనేక సంస్థల్లో ప్రైవేటీకరణ కొనసాగింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మూల స్తంభాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ రంగంలో కార్మికు ఉద్యమం మీద కార్మిక ఐక్యత పై తీవ్ర దాడి కొనసాగింది. కార్మిక చట్టాల సవరణలు కార్పోరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానం తీసుకువచ్చారు హైర్ అండ్ ఫైర్ సిస్టం (వాజ్పేయి కాలం నుండి ) 2024 నరేంద్ర మోడీ కార్మిక హక్కులపై మరింత దాడి. నాలుగు లేబర్ కోట్లు పార్లమెంటులో 2019 20లలో ఆమోదింప చేసుకున్నారు 29 కేంద్ర చట్టాలను రద్దు చేశారు. ఎనిమిది గంటల పని దినం కనీస వేతనం సంఘం పెట్టుకునే హక్కు సమ్మె హక్కును కార్మిక శాఖ పనితీరు, అసంఘటిత కార్మికుల హక్కులు స్కీం వర్కర్ల హక్కులు కాల రాయబడ్డాయి. బిజెపి పాలిత రాష్ట్రాలు మరికొన్ని రాష్ట్రాల్లో కార్మిక చట్టాల సవరణలకు ప్రయత్నం.గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తదితర. ఎఫ్ టి ఈ ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ సిస్టం తీసుకువచ్చారు. 30% అప్రెంటీసులను అనుమతించారు. మోడీ కాలంలో ప్రభుత్వ సంస్థలపై దాడి మరింత ఉధృతం చేశారు. కులం మతం మస్తిత్వ భావజాలంతో కష్టజీవులు ఐక్యతను భంగం చేసి భావోద్వేగా రాజకీయాలు కార్మికుల ఐక్యతను దెబ్బతీయడానికి బిజెపి రాజకీయ ప్రయోజనాలకు కాపాడుకోవడానికి కుటిల యత్నాలు. మతాన్ని రాజకీయాలకు వాడుకుంటూ మతతత్వాన్ని రెచ్చగొడుతున్నది. రాజ్యాంగం కల్పించిన హక్కుల పై దాడి చేస్తున్నది. ఉదాహరణ వాక్ స్వాతంత్రం, పత్రిక స్వేచ్ఛ, రిజర్వేషన్స్ కోల్పోవడం. సి ఏ ఏ, ఎన్ ఆర్ సి, ఎన్ పి ఆర్ లను తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్, సిఐటియు సీనియర్ నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి వంగాల విజయలక్ష్మి, ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి శేఖర్, మరియు తదితర కార్మికులు పాల్గొన్నారు

## వేములవాడ రాజన్నకు 'వెలిచాల 'పది లక్షల విరాళం

**వేములవాడ, నేటిధాత్రి:**
తెలంగాణలోనే ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు రూ. 10లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసి ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. తాను దేవస్థానానికి ఉడతా భక్తిగా రూ.10 లక్షల రూపాయులు విరాళాన్ని అందిస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారంఈ మేరకు బుధవారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఆలయ అధి కారులకు రూ.10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
31-05-2024 శుక్రవారం

## కానిస్టేబుల్‌తో దురుసు ప్రవర్తన



**బంజారాహిల్స్, నేటిధాత్రి:**
బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌పట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని కమాండ్ కంట్రోల్ వద్ద ఈనెల 28న మధ్యాహ్నం ముగ్గురు వ్యక్తులు బైక్‌లమీద వచ్చి తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. సరిగ్గా గేటు ముందు బైక్‌లు అపి వాళ్లు వాదన చేస్తుండడంతో అక్కడే డ్యూటీ చేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ శ్రద్ధాంత్ మోహన్ అక్కడకు వచ్చాడు. గేటు ముందునుంచి ముందుకు వెళ్లాలని, గొ

## సైకిల్ యాత్రతో భద్రాచలం బయలుదేరిన హనుమాన్ స్వాములు

**నర్సంపేట, నేటిధాత్రి:**
దుగ్గొండి మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ స్వాములు దీక్ష పూర్తిచేసుకొని ఇరుముడితో సైకిల్ యాత్ర ద్వారా భద్రాచలం బయలుదేరా రు.41 రోజుల మండల దీక్షలు నియమనిష్ఠలతో చెప్పట్టిన హనుమాన్ మాలధారణ స్వాములు గుజిలే రాము, తాటికొండ వెంకన్న చారి, ఐలాపురం శ్రీకాంత్ చారి, మనోజ్ చారి ముసుకు మధుకర్‌లు గురువారం దీక్ష పూర్తిచేసుకొని ఇరుముడులతో సైకిల్ యాత్ర ద్వారా భద్రాచలం బయలుదే రినట్లు వారు పేర్కొన్నారు.వచ్చే నెల 1 న హనుమాన్



జయంతి సందర్భంగా తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత కల్గిన భద్రాచలం వెళ్లి ఇరుముడి సమర్పిస్తామని తెలిపారు.

# బస్సు షెల్టర్ లు ఏర్పాటు చేయండి సారూ

◆ఆర్కేపి అంటే అధికారులకు, నాయకులకు చులకనేనా...?

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. మహిళలలు బస్సులలో ప్రయాణించాలంటే ముందుగా వారు ప్రయాణించే ప్రాంతాలలో బస్సు షెల్టర్లు ఉండాలి, కానీ అందుకు భిన్నంగా రామకృష్ణాపూర్ పట్టణంలో ఎక్కడ చూసినా బస్సు షెల్టర్ లేక మహిళలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రామకృష్ణాపూర్ పట్టణం నుండి బెల్లంపల్లి, గోదావరిఖని ఏరియాలకు నిత్యం వందలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులంతా ఆర్టీసీ బస్సులలో, ప్రైవేట్ వాహనాలలో ప్రయాణిస్తుంటారు కానీ ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్కడ కూడా బస్సు షెల్టర్లు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్ స్టాండ్ లు ఉన్నా సరే అవి నిరుపయోగంగా ఉన్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆర్కేపి అంటే అధికారులకు, నాయకులకు చిన్నచూపేనా ..? అని పుర ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.ఇక మంచిర్యాలకు అయితే బస్సు సౌకర్యం లేక కొన్ని సంవత్సరాలే గడుస్తోంది.బస్సు సౌకర్యం ఉన్న ప్రాంతాలలో బస్ షెల్టర్ లు లేవు.పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ ప్రాంతంలో ఉన్న బస్ స్టాండ్ నిరుపయోగంగా,శిధిలావస్థలో ఉండడంతో ప్రయాణికులంతా రోడ్డు పక్కననే నిలబడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్ చౌక్ వద్ద ఉన్న బస్ స్టాండ్ రోడ్డుకు దూరంగా ఉండటంతో బస్సులు,ప్రైవేట్ వాహనాలు అటు వైపుకు వెళ్ళని కారణంగా ఆ బస్ స్టాండ్ షెట్టర్స్ ను మున్సిపాలిటీ అధికారులు అద్దె ప్రాతిపదికన అద్దెకు ఇవ్వడంతో మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుంది. ఒకవేళ అట్టి బస్ స్టాండ్ లో ఉన్న షట్టర్స్ ను కాళీ చేయించి ప్రయాణికులకు అనువుగా ఉంచి బస్సులు నడిపిస్తే రాత్రి వేళల్లో బస్సు స్టాండ్ లో ప్రయాణికులు ఉండరు కాబట్టి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుందనే అభిప్రాయం ప్రయాణికుల్లో ఉన్న నేపథ్యంలో అట్టి బస్సు స్టాండ్ షట్టర్స్ ను మున్సిపాలిటీ అధికారులు అద్దె ప్రాతిపదికన కొనసాగిస్తేనే ఆదాయం సమకూరుతుంది అని పుర ప్రజలు మేధావులు అభిప్రాయపడుతున్నారు. రాజీవ్ చౌక్ లో రోడ్డు పక్కననే బస్ షెల్టర్ ను ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు అనువుగా రోడ్డుకు పక్కనే ఉండటంతో ఎండాకాలమైనా, వానాకాలమైన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని అశోక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విధంగా బస్సు షెల్టర్ లను సంబంధిత అధికారులు చొరవతీసుకొని ఏరియా ఆసుపత్రి, రాజీవ్ చౌక్, అంగడి బజార్,





యూనియన్ (ఆంధ్రా) బ్యాంక్, రామాలయం ఏరియాలలో బస్సులు ఆగే ప్రదేశాల్లో బస్ షెల్టర్ లు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరుతున్నారు. ప్రయాణికులంతా బస్ షెల్టర్ లు ఏర్పాటు చేయండి సారూ అని వేడుకుంటున్నారు.

## మృతి చెందిన చుంచు సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**హసన్ పర్తి, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని దేవన్నపేట లో గత 3 నెలల క్రితం గుండె పోటుతో మృతి చెందిన చుంచు సురేష్ కుటుంబానికి పేదల పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నిరు పేదలకు ఏ కష్టం వచ్చిన అన్నా అంటే నేను ఉన్నానంటు ముందుకు అడుగు వేసె యువనేత సూరం రాజు జన్మదినం సందర్భంగా ఆటో డ్రైవర్ సురేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లల చదువుల నిమిత్తమై తన వంతు సహాయంగా 10000/- పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో



సూరం రాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి



**పరకాల, నేటిధాత్రి:**
అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరు చేయబడిన పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు పూర్తి చేసి అందంగా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే పరకాల ఉర్దూ మీడియం పాఠశాలలో పనులు అసంపూర్తిగా ఉన్నవాటిని వెంటనే పూర్తి చేసి పంపిస్తే వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని పనులు పూర్తి అయిన పాఠశాలలో పేయింటింగ్ చేసిన తర్వాత బెంచీలు కుర్చీలు తదితర సామగ్రిని సరఫరా చేస్తామని అన్నారు. కాంపౌండ్ వాల్ ఉన్న పాఠశాలల్లో లోపల మంచి మొక్కలు నాటి అందంగా తీర్చి దిద్దాలని అన్నారు. అనంతరం ఎరువులు విత్తనాల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు



నిర్వహించి రికార్డులను పరిశీలించారు.రైతులకు నఖిలీ విత్తనాలు అమ్మరాదని ఒకవేళ ఏవైనా పిర్యాదులు వస్తే దుకాణాదారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎప్పటికప్పుడు తమ సిబ్బంది తో తనఖీలు చేయించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్.వెంకటనారాయణ,రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె నారాయణ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు,తహసీల్దార్ ఏ.వీ భాస్కర్,మున్సిపల్ కమీషనర్ నరసింహ,మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఐకేపి ఏపియం క్రాంతి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఓ.ఏలు,టి.యల్.యఫ్ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన స్వేరో స్టూడెంట్స్ యూనియన్

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు





**హన్మకొండ, నేటిధాత్రి:**
స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ నిన్న గాంధీభవన్లో ప్రెస్ మీట్ పెట్టి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ ను గూండాలు గా తయారు చేస్తున్నాడని అనడంతో ఈరోజు మొదటి గేటు వద్ద కే నాగరాజు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. మరియు కే నాగరాజు వెంటనే ఆర్ఎస్పీకి క్షమాపణ చెప్పి వారు వ్యాఖ్యానించిన మాటలను వెనక్కి తీసుకోవాలని కోరారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని మరియు వరంగల్ జిల్లాలో అడుగడుగునా అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేయడం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ గా తీర్చిదిద్దిన యువకులు ఎంతోమంది ప్రపంచనికే దిక్సూచి ఇలా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సాత్విక్, సాయి, రత్నాకర్, నరేష్ మరియు హర్షవర్ధన్ జరిగింది తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యం


▶▶ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ

**పరకాల నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుండి జరుగే మాదిగల జన సభలను జయప్రదం చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ కోరారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మాదిగల జన సభలను విజయవంతం చేయాలని బుధవారం వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మైస ఉపేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే ఏకైక లక్ష్యంగా మాదిగలు ఎంహెచ్ పిఎస్ సంఘం పనిచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జనజాతర సభలు జూన్ నెల నుంచి అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.మాదిగల జన జాతర



సభను ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే తేదిని త్వరలో ప్రకటిస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కార్యకర్తలు కార్యక్రమం విజయవంతం చేయడానికి సిద్ధపడాలని కోరారు.

# తల్లి మందలించిందని బాలుడి ఆత్మహత్య



**నర్సంపేట, నేటిధాత్రి:**
ఎండలో ఆడుతుండగా తల్లి మందలించిందని క్షీణికావేశానికి గురై ఒక బాలుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని మైసంపల్లె గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు,దుగ్గొండి ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మైసంపల్లె గ్రామానికి చెందిన మోకిడే శాంత చిన్న కుమారుడు మోకిడే సిద్దు (కాంతారావు) 9 సం. తో పాటు మరో 15 సంవత్సరాల వయసుగల కుమారుడు ఉన్నారు. పెద్ద కుమారుడు 10వ తరగతి కోచింగ్ కోసం పాఠశాలకు వెళ్లాడు.చిన్న కుమారుడు సిద్దు మూడవ తరగతి చదువుతూ వేసవి సెలవుల సందర్భంగా ఇంటి వద్ద ఉంటున్నాడు. గత వారం రోజులుగా విపరీతమైన ఎండలు ఉండడంతో బయటకు వెళ్ళద్దని తల్లి మందలించింది.క్షిణికావేశానికి గురైన సిద్దు గురువారం ఇంట్లో ఉన్న తల్లి స్లాబ్ పై ఆరేసిన బట్టలు తెచ్చేందుకు వెళ్ళగా ఇంట్లోని ఫ్యాను కొండికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎదురుగా ఉన్న



ఇంటివాళ్లు గమనించి అరుపులు వేస్తూ సిద్దుని బయటకు తీయగా అప్పటికే చనిపోయాడు. మేనమామ డోలే యువరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా అనంతరం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

# సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టాలి





**భూపాలపల్లి, నేటిధాత్రి:** గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలసి మహముత్తారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పాఠశాలల్లో జరుగుతున్నమరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముందుగా మహముత్తారం మండలం కోనంపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 3.94 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మతులను, కొత్త ముత్తారం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 3. 84 లక్షలతో చేపట్టిన పనులు, మహముత్తారం గ్రామంలోని కెజిబివి పాఠశాలలో 6.30 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 5 వ తేదీ వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ముందస్తుగా 25 శాతం నిధులు మంజూరు చేశామని, చేపట్టిన పనులకు నిధులు సరిపోకుంటే ప్రతిపాదనలు పంపాలని, అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివో లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహముత్తారం లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న డాక్టర్ క్వాటర్స్ ను సందర్శించి ఆగస్టు 15 లోపు భవన నిర్మాణం పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మహముత్తారం లో గల రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి మరియు పనులు పూర్తి చేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టిన వివో లతో సమీక్ష నిర్వహించి పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి వారం రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహముత్తారం మండలంలో మొత్తం 30 పాఠశాలలకు గాను 1.60 లక్షల డెబ్బై వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు రైతు వేదిక ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూలు యూనిఫామ్స్ ధరించిన చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టిన మహిళలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ నరేష్, సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి డి ఓ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి ఈ శేషగిరిరావు, ఏ ఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించినందుకు 15 వ వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన బండారు



**వనపర్తి, నేటిదాత్రి:** వనపర్తి పట్టణంలో 15వ వార్డు లో పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించినందుకు 15వ వార్డు ప్రజల తరఫున అధికారులకు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి నేటి ధాత్రి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు వర్షం వస్తే ఒక సైడు బీటీ రోడ్డు వెయ్యనందుకు ప్రమాదకరంగా ఉండడంతో 15 అవార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ నేటి ధాత్రి దినపత్రిక దృష్టికి తీసుకపోవడంతో అధికారులు ఎమ్మెల్యే స్పందించి విస్తరణ పనులు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు బండారు మాట్లాడుతూ జెర్రిపోతుల మైసమ్మ నుండి రామా టాకీస్ కొరకు 45 కోట్లతో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి నిధులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేయంచారని అట్టి నిధులతో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని అన్నారు . ఓల్డ్ యూకో బ్యాంక్ క్రాసింగ్ దగ్గర డివైడర్ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు రామా టాకీస్ ఎదురుగా శ్రీ సాయి ఎలక్ట్రికల్ నుండి ఓల్డ్ యూకో బ్యాంకు క్రాసింగ్ వరక కొంత భాగం డాం బర్ రోడ్డు వేయకుండా వదిలి వేశారని ఇట్టి రోడ్డును పూర్తిచేయాలని బండారు అధికారులను ఎమ్మెల్యేను కోరారు గురువారం నాడు రోడ్ల విస్తరణ పనులను మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ పరిశీలించార ఈ కార్యక్రమంలో న్యాయవాది అయిత కృష్ణ మోహన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చీర్ల శ్రీనివాసులు ఠాగూర్ పాపిశెట్టి శ్రీనివాసులు బండారు రాజు వార్డు ప్రజలు ఉన్నారు

# రైతులు ఆవేదన చెందుతుండగా వారికి నష్ట పరిహారం



**భద్రాచలం, నేటిధాత్రి:** ఈరోజు భద్రాచలం కునవరం రోడ్ నందు కరకట్ట నిర్మణ పనులు జరుగుతుండగా పంట పొలాలకు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతుండగా వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హైదరాబాద్ లో ఉన్నారు. వారి సమస్యలను స్థానిక నాయకులు రత్నం రమాకాంత్ ఫోన్ ద్వారా శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సంఘటన స్థలానికి పర్యవేక్షరించమని తెలియజేశారు. అధికారులు ఫోన్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు కి రైతుల సమస్యలను వివరించగా స్థానిక శాసనసభ్యులు రెండు రోజుల్లో భద్రాచలం చేరుకొని సంఘటనా స్థలానికి వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. దీనితో రైతులు వారి పనులు ప్రారంభించుకోమని కరకట్ట నిర్మాణ కాంట్రాక్టర్ వారికి తెలియజేశారు. వెంటనే స్పందించిన తెల్లం వెంకట్రావు కి సంబంధిత రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, చిట్టిబాబు, నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# సెంటిమెంటుతో ప్రజలను రెచ్చగొట్టుడు కేసీఆర్ కు అలవాటే

▸▸ సెంటిమెంటుతో ప్రజలను రెచ్చగొట్టుడు కెసిఆర్ కు అలవాటే

▸▸ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మహమ్మద్ అంకూస్



**దేస్క్, నేటిధాత్రి:** ప్రజల్లో ఉనికిని కోల్పోతున్న ప్రతిసారి కెసిఆర్ ప్రజలను రెచ్చగొట్టి, చిచ్చు పెట్టి దుమారం రేపడం అలవాటు, ఉద్యమ సమయంలో కేసీఆర్ ఎటువంటి పిలుపునిచ్చిన తెలంగాణ ప్రజలు నమ్మిళ్లు స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన తర్వాత కెసిఆర్ వైఖరి తేటతెల్లమైపోయింది. రాష్ట్రాన్ని విపరీతమైనటు వంటి ధోరణిలో వివిధ రూపాల్లో దోచుకొని రాష్ట్ర ప్రజల బాగోగులు పట్టించుకోకుండా దొరల పాలన కుటుంబ పాలన కొనసాగించి లక్షల కోట్ల దోచుకొని మళ్లీ నేడు ఆంధ్ర తెలంగాణ అనేటువంటి సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను కవులను కళాకారులను మేధావులను పట్టించుకోని కేసీఆర్ ఇవాళ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ విషయంలో ఆంధ్ర తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టడం అనేది తన వైఖరికి నిదర్శనం. తాను అధికారంలో ఉన్నప్పుడు తన కూతురు కవిత బతుకమ్మ పాటకు రహమాన్ తో సంగీతం సమకూర్చితే ఏమీ లేదు, ఆంధ్రవాళ్ళైనా మెగా కృష్ణారెడ్డికి కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టు అప్పజెప్పితే ఏమీ లేదు, చిన్న జీయర్ ట్రస్టుకు విరాళంగా 12కోట్ల భూమి ని ఇవ్వటం, విశాఖ శారదా పీఠం కి 2కోట్ల భూమి విరాళం ఇస్తే ఏమీ లేదు, ఆనంద్ సాయి తో యాదాద్రి టెంపుల్ కి డిజైన్ చేయింస్తే ఏమిలేదు, హీరోయిన్ సమంత ని బ్రాండ్ అంబాసిడర్ గా పెడితే తప్పు లేదు,జై తెలంగాణ అనని నాయకులను తన క్యాబినెట్ లో చేర్చుకొని మంత్రి పదవులు ఇస్తే ఏమీ లేదు, రాష్ట్రం వచ్చేంతవరకే ఆంధ్ర,తెలంగాణ వచ్చింది కాబట్టి మనమంతా ఒక్కటే, తెలుగు వారమంతా ఒకటే అని శుద్ధపూస ముచ్చట్లు చెప్పిన కేసీఆర్ "తాను చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం"అన్నట్టుగా నేడు జయ జయహే తెలంగాణ పాటకు సంబంధించి కీరవాణిని సంగీత దర్శకునిగా పెట్టుకుంటే ఆంధ్ర వాడిని సంగీత దర్శకుడుగా పెట్టుకుంటారా...? అనేటువంటి విషయాన్ని ప్రజల్లో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. మరి విజ్ఞులమైనటువంటి మనము ఆలోచించాలి కదా పది సంవత్సరాల్లో తెలంగాణలో ఉన్నటువంటి కవులను, కళాకారులను పట్టించుకోలేదు, రాష్ట్ర గీతాన్ని పట్టించుకోలేదు ఇవాళ ఆంధ్ర తెలంగాణ అనేటువంటి విషయాన్ని తీసుకొచ్చి ప్రజలను రెచ్చగొడుతుంటే తెలంగాణ ప్రజలం గొర్రెలము కాదు పిచ్చోళ్ళం కాదు కాబట్టి విజ్ఞులమైనటువంటి ప్రజలు గుర్తించి సెంటిమెంటు రాజకీయాలు చేసి బ్రతకాలనుకునే వారికి బుద్ధి చెప్పి విజ్ఞులుగా ఆలోచిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనే విషయాన్ని గమనించాలి. కెసిఆర్ ఫ్యామిలీకి కావాల్సింది రాజకీయం ప్రజలను రెచ్చగొట్టడం.మనకు కావలసింది రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రజల పాలన, కెసిఆర్ పాలన రాచరికం, కుటుంబ పాలన మనం చూసాం ఇంకా వారి సెంటిమెంట్ ముచ్చట్లు నమ్మి మనం సపోర్ట్ చేస్తే "నమ్మి నానపెడితే పుచ్చి బుర్రలైనట్లు"గా ఉంటది మన పరిస్థితి కాబట్టి తెలంగాణ ప్రజలారా ఇప్పటికైనా తెలంగాణను సర్వనాశనం చేసి లక్షల కోట్లు దోచుకున్న వారు చెబితే మనం వినే పరిస్థితుల్లో లేము అనేటువంటి విషయాన్ని గ్రహించాలని వేడుకుంటున్నాం.

# జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**వనపర్తి, నేటిదాత్రి:** జూన్ 2న జేరి గా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించేందు కు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ అధికారులను కోరారు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అదనపు కలెక్టర్ యం. నగేష్ తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పూర్తి చేయాలని ఏర్పాట్లలో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# బాలింతల మరియు శిశు మరణాలు జరగకుండా చూడాలి

▸▸ డీఎంహెచ్ వో డాక్టర్ అల్లం అప్పయ్య





**ములుగు జిల్లా, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో మాత శిశు మరణాలు జరగకుండా చూడాలని ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య అన్నారు ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు ఆసుపత్రిలో ప్రతి మంగళ గురు వారాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమ%శీ% వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న సేవలు రోగుల ద్వారా ఆరా తీశారు. అనంతరం వైద్యులు సూపర్వైజర్లు సిబ్బందితో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు కొత్తగా జనవరి 2024 నుండి నూతనంగా నిర్వహిస్తున్న బాలింతల ఆరోగ్య సంరక్షణ మరియు శిశు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా మాతా శిశు మరణాలు రేటును తగ్గించాలని కమిషనర్ ఆదేశించినట్లు తెలిపారు ప్రసవం అనంతరం తల్లి బిడ్డలను 45 రోజులు కనీసం 6 నుంచి 7 సార్లు సందర్శించి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేస్తూ స్టేట్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ములుగు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక బాలింత మరణం సంభవించిందని రాబోయే రోజుల్లో ఇలాంటి మరణాలు జరగకుండా వైద్యులు సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు అవగాహన చేయాలని సూచించారు. మండల కేంద్ర ంలోని ఇద్దరు బాలింతల ఇంటికి వెళ్లి వారి యొక్క తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు వాళ్లకి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు సూచనలు చేసి మందులను అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాతా శిశు సంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రిషిత, డాక్టర్ భవ్య, హెల్త్ ఎడ్యుకేటర్ భాస్కర్, పిహెచ్ఎన్ఓ శోభ, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, శోభ, కవిత, సంపూర్ణ ,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి గుడికి 80000 తో గ్రానైట్ రేకులు అందజేత

▸▸ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామ ఉత్తర ముఖ ఆంజనేయ స్వామి గుడికి బిల్ల రఘునాద్ రెడ్డి గారి సౌజన్యంతో గొర్లవీడు వాస్తవ్యులు తిప్పిరెడ్డి పద్మ- శంకర్ రెడ్డి గార్లు 50,000 రూపాయల వ్యయంతో గ్రానెట్ వేయించారు హనుమాన్ గుడి ముందు రేకుల షెడ్ 30,000 రూపాయల వ్యయంతో రాజోజు నిర్మల -ఆనందం రాజోజు చంద్రకళ -సాంబమూర్తి రాజోజు రాధికా -రాజు దంపతులు నిర్మాణం చేసి అందించారని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు వారి సేవలకు గాను గ్రామ ప్రజలు కృతజ్ఞత పూర్వక అభినందనలతో పాటు హర్షం వ్యక్తం చేసారన్నారు ఈ కార్యక్రమంలో బెతి రవీందర్ వాలా నర్సింగరావు దూలం శంకర్ ఆకుల దామోదర్ బెనికి రాజు గాజ రమేష్,పూజరి భాస్కర్ గంపల స్వామి గందే శ్రీను గడ్డం చందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

➤ అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

➤ ప్రైవేటు విద్యాసంస్థలను తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలాచుడాలి

➤ ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు



**జమ్మికుంట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని అలాగే ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి (ఏఐఎస్ఎఫ్) పక్షాన డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడి అరికట్టే విధంగా ఫ్రీజర్ నియంతను చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగా బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సంక్షేమ హాస్టళ్లు, యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెరిగేల కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు,యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్ టాప్స్, మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని, ఫీజుల పేరిట ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని , ప్రభుత్వం విద్యాశాఖ ఫీజులు నియంత్రణకి కఠిన చట్టాలు అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని లద్దునూరి విష్ణు డిమాండ్ చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో అన్నదాన కార్యక్రమం



**జమ్మికుంట, నేటిదాత్రి:** కార్యకర్తల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది ఈరోజు జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య గారి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో శివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో అన్నదాన కార్యక్రమం మరియు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారు రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు వారికి ఆయురారోగ్యాలు దేవుడు ఇవ్వాలని శివాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, దేశిని కోటేశ్వర్, రాచపల్లి రమేష్, మొలుగూరి పద్మావతి, కౌన్సిలర్ వీరన్న గౌడ్ దొగ్గల భాస్కర్ ,తిరుపతి శ్రీనివాసు గుల్లి జపాన్, మొలుగూరి సతీష్ చాంద్ పాషా, పోతిరెడ్డి మల్లయ్య, మాధవరావు, శ్రీనివాసు, రాచపల్లి శ్రీనివాస్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు



# చెల్పూర్ కేటీపీపి డైరెక్టర్ను కలిసిన కార్మిక సంఘం



**గణపురం, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం ఆధ్వర్యంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అర్టీజన్ కార్మికుల సమస్యలు గురించి ఈ రోజు విద్యుత్ సౌదా లో డైరెక్టర్ హెచ్ ఆర్ అడ్మినిస్ట్రేషన్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి కెటిపిపి లోని అర్టీజన్ కార్మికులు సుదూర ప్రాంతాల నుండి వస్తున్నారు వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతు న్నారు అర్టీజన్ కార్మికులకు వసతి గృహాలు సినియారిటి జాబితా చేసి పదోన్నతులు కల్పించి, యూనిఫాం మరియు రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి సంవత్సరం సబ్బులు, సరుపులు, క్లాత్ లు అందించాలని వినతిపత్రం అందజేశారు త్వరలో వీటన్నింటినీ పరిసీలన చేసి అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రిజినల్ కార్యనిర్వాహక అధ్యక్షులు మామిండ్ల నాగరాజు, సభ్యులు లక్కం విజేందర్, బొమ్మకంటి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాజముద్ర విడుదల వాయిదా



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ కొత్త లోగో అంటే అధికారిక రాజముద్ర ఖరారు అయ్యిందని, దానిని దశమ వార్షికోత్సవంలో విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీనిని ప్రస్తుతానికి వాయిదా వేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పూర్తిగా చర్చించి, తుదిరూపు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. హడావిడి నిర్ణయం తీసుకోరాదన్న ఆలోచనలో ఉన్నారు. లోగో దాదాపు ఖరారయ్యిందని గత 24 గంటలుగా హడావుడి జరిగింది. వరుసగా సిఎం రేవంత్ సమావేశాలు పెట్టి చర్చించారు. అదిగో ఇదిగో రిలీజ్ అంటూ కాంగ్రెస్ నేతల ప్రచార హడావిడి కనిపించింది. ఇక సోషల్ మీడియాలో అయితే ఇదిగో ఇదే ఫైనల్ లోగో అని ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. అయితే.. తెలంగాణ కొత్త రాజముద్ర ఆవిష్కరణ వాయిదా పడింది. తొలుత జూన్– 2 విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 2న కాకుండా మరో రోజున ఈ కార్యక్రమం చేపట్టాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే.. తెలంగాణ గీతం మాత్రమే జూన్ 2నే యధావిధిగా విడుదల చేస్తారని తెలుస్తోంది. అయితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజల్లో ఓ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం పునరాలోచనలో పడిందనే వాదన కూడా గట్టిగానే నడుస్తోంది. కొత్త లోగోలో కాకతీయ తోరణం, చార్మినార్ స్థానంలో అమరవీరుల స్థూపానికి రేవంత్ రెడ్డి సర్కార్ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలైన మూడు సింహాల లోగోను పైభాగంలో పొందుపరిచినట్లు కొన్ని చిత్రాలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఈ లోగోనే రేవంత్ ప్రభుత్వం దాదాపు ఖరారు చేసిందని వార్తలు వచ్చాయి. మొత్తం 40కిపైగా డిజైన్లను ప్రభుత్వం పరిశీలించగా.. ఒక్కటి మాత్రం ఖరారు చేసిందని టాక్. మరో రెండు రోజుల్లో అవతరణ ఉత్సవాల నేపథ్యంలో రిలీజ్ చేయాలని నిర్ణయించినప్పటికీ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది. పలు రకాల లోగోలు డిజైన్ చేయగా.. రాజముద్రలో మూడు సింహాల జాతీయ చిహ్నం, వ్యవసాయం, తెలంగాణ అమరవీరుల స్థూపం, కాంగ్రెస్ పతాకంలోని రంగులకు చోటు లభించినట్లు తెలుస్తున్నది. ఈ లోగోను దాదాపు ఖరారు చేసినట్లు వార్తలు వచ్చాయి. సాయంత్రం 4 గంటలకు రాజకీయ పార్టీల నేతలతో భేటీ తర్వాత రాష్ట్ర చిహ్నాన్ని ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగింది.

# రాజముద్రలో చార్మినార్ తొలగింపు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు.
అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోష పడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు.

## రేవంత్ రెడ్డి, అందెశ్రీ మోసం చేశారు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
జయ జయహే తెలంగాణ పాటను మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణితో కంపోజ్ చేయించడం పట్ల జగిత్యాలకు చెందిన సంగీత దర్శకుడు ఎస్వీ మల్లిక్ తేజ ఆవేదన వ్యక్తం చేశారు. జయ జయహే పాటకు అర్జెంట్‌గా సంగీతం అందించాలని ఏడాదిన్నర క్రితం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క కోరారని ఆయన తెలిపారు. అప్పుడు అదే రోజు పొద్దున చెబితే.. అన్ని పనులను పక్కనబెట్టుకుని పాటకు సంగీతం అందించానని చెప్పారు. అప్పుడు ఉన్న తక్కువ సమయంలో పరిమితమైన బడ్జెట్‌లో పాట రూపకల్పన చేసి ఇచ్చానని తెలిపారు.
తాను కంపోజ్ చేసి పాట విన్న తర్వాత అద్భుతంగా పాట చేశానని అందెశ్రీ ప్రశంసించారని మల్లిక్ తేజ తెలిపారు. మహిళల బృందగానంతో బాగుందని మెచ్చుకున్నారని తెలిపారు. ఉన్నత ప్రమాణాలతో రూపొందించే అవకాశాన్ని తనకే కల్పిస్తామని మాట ఇచ్చారని పేర్కొన్నారు. అయితే తనకు కాకపోయినా.. వేరే తెలంగాణ వాళ్లకు కాకుండా కీరవాణితో పాడించడం బాధగా ఉందన్నారు. కీరవాణి అంటే అందరికి అభిమానం ఉంటుంది.. కానీ ఆయన్ను తలదన్నే మ్యూజిక్ డైరెక్టర్ తెలంగాణలో లేదని అనడం బాధగా అనిపించిందని అన్నారు. అప్పుడు ఏడాదిన్నర కిందట కూడా కీరవాణితో పాడించుకుంటే అయిపోయేది కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ లేదన్నప్పుడు చిన్న కళాకారులతో పాడించారని.. ఇప్పుడు ప్రభుత్వం వచ్చి, సమయం ఉండి.. సరిపడా బడ్జెట్ ఉన్న సమయంలో కూడా చిన్న కళాకారులకు అవకాశం ఇచ్చి ఉంటే గుండెల్లో పెట్టుకునే వారని అన్నారు. వాళ్లు ఆస్కార్ గ్రహీతలు అని.. మీరిచ్చే అవకాశం వాళ్లకు ఆస్కార్ కిందనే ఉంటది తప్ప ఆస్కార్‌పైన ఉండదని తెలిపారు. మాలాంటి చిన్న కళాకారులకు అవకాశమిస్తే మరింత ప్రేమతో పనిచేసేవాళ్లం కదా అని చెప్పుకొచ్చారు.

## ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన

ఆదిలాబాద్, నేటిధాత్రి :
పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కారు. అయితే పలు జిల్లాల్లో విత్తన సంక్షోభం నెలకొన్నది. విత్తనాల కోసం రైతుల వెతలు అన్నీ ఇన్నీ కావు. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా పత్తి విత్తనాలకొరతపై రైతుల ఆగ్రహం వ్యక్తంగా చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడో రోజు విత్తనాల కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. విత్తనాల పంపిణీ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్ చౌక్‌లో రైతులు ధర్నా చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విత్తనాల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీ పత్తి విత్తనాలను హోల్‌సేల్ వ్యాపారి మరో దుకాణానికి తరలించడం ఆదిలాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మూడు రోజులుగా రైతులు బారులు తీరి ఆ కంపెనీ విత్తనాల కోసం ఇబ్బందులు పడుతుండగా గురువారం ఆదిలాబాద్ పట్టణం కిసాన్ చౌక్‌లోని నిఖిల్ ట్రేడర్స్ విత్తనాల దుకాణం నుంచి వాహనంలో 160 బ్యాగులను ఇచ్చోడ కేంద్రానికి తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. రోజంతా లైన్లో నిల్చుంటే రెండు పత్తి విత్తన బ్యాగులు కూడా దొరకడం లేదని,
ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు డీలర్‌ను నిలదీసిన రైతులంతా పంజాబ్ చౌరస్తా రహదారిపై బైఠాయించడంతో ఉద్రిక్తత నెలకొంది. వెంటనే డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. హోల్ సేల్ దుకాణం నుంచి ఇచ్చోడ రిటైల్ డీలర్‌కు వే బిల్లుతో సహా పత్తి విత్తనాల ప్యాకెట్లు పంపుతున్నట్టు డీలర్ తెలిపాడు. దీంతో ఆగ్రహించిన రైతులు దొంగచాటుగా విత్తనాల అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని నిలదీశారు. నిఖిల్ ట్రేడర్స్ నుంచి పత్తి విత్తనాల తరలింపు వ్యవహారంపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిజంగానే బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. విత్తనాల కొరత, డీలర్ల ఆగడాలపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని వ్యవసాయ అధికారి పుల్లయ్య భరోసా ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

## ఉపాధి కూలీకి వెండినాణాలు లభ్యం

**సిద్దిపేట, నేటిధాత్రి :**
ఉపాధి పనులు చేస్తున్న ఓ కూలీకి పురాతన కాలం నాటి వెండినాణాలు లభించాయి. మట్టి తీవ్వుతుండగా ఓ చిన్న డబ్బాలాంటిది దొరికింది. దానిని తెరిచి చూడగా అందులో పాత నాణాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర దొరికింది. దీంతో తొలుత రాతి పాత్రను ఓపెన్ చేసేందుకు కూలీలు భయపడ్డారు. కొంతమంది కూలీలు దానిని తెరిచి చూశారు. ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25 వెండి నాణెలిలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. పురాతన నాణెములు దొరికిన విషయాన్ని గ్రామస్తులు బహిర్గతం చేయగా చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ తదితర అధికారులు గ్రామానికి చేరుకొని, కూలీలకు దొరికిన నాణెలిలను పరిశీలించారు. ఇవి నిజాం కాలం నాటి నాణెములుగా భావిస్తున్నట్లు తెలిపారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకున్నారు. ఈ నాణెములు, ఉంగరాలను పురావస్తు శాఖకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

## తెలంగాణలో మళ్లీ మండుటెండలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. అకాల వర్షాలు ముఖం చాటేయడంతో ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మళ్లీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ ఒకటిన భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి,
మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. మరో వైపు నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతం మీదుగా కేరళలోకి ప్రవేశించాయని పేర్కొంది. రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, నైరుతి, మధ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు ప్రాంతాల్లోకి రాబోయే రెండుమూడు రోజుల్లోనే విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

## ఇండియా కూటమిదే అధికారం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
లోక్ సభ ఎన్నికల్లో ఇండియా నిర్ణయాత్మక తీర్పును పొందుతుందని , 48 గంటల్లోనే ప్రధానిని ఎన్నుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం తెలిపారు. ఇండియా బ్లాక్ గరిష్ఠ సీట్లను పొందగలదని కూడా ఆయన తెలిపారు. ఏడోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇన్క్లూజివ్ అలెయెన్స్(ఇండియా) దిగువ సభలో 272కు పైగా సీట్లు గెలుచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు.
ఇండియా 'జన్బంధన్' పార్టీలో ప్రజా తీర్పును పొందాక ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరతాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసుకోకూడదనేది నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.
నితీశ్ కుమార్, ఎన్. చంద్రబాబు నాయుడు వంటి వారిని చేర్చుకుంటారా? అని అడిగినప్పుడు జైరామ్ రమేశ్ నితీశ్ కుమార్ పల్టీ కొట్టడంలో మాస్టర్' అన్నారు. చంద్రబాబు నాయుడు 2019 లో కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్నారు. ఇండియా జనబంధన్ ప్రజా తీర్పును పొందాక కేవలం ఇండియా పార్టీలే కాక, ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరొచ్చని అన్నారు.సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీలతో కూడిన కాంగ్రెస్ హై కమాండ్ ఇండియా బ్లాక్ లో ఎవరిని చేర్చుకోవాలో, ఎవరిని చేర్చుకోకూడదన్నది నిర్ణయిస్తుందని వివరించారు.

## ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే.. రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యల పై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవా లు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయమాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు. కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని,చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

## ఫోన్‌ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయట పడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయ న్నారు. అక్రమాలు, కుంభకోనాలు వెలుగులోకి వస్తున్నా సీబీఐ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని ప్రభాకర్ తప్పుపట్టారు. సివిల్ సప్లైస్ కుంభకోణాన్ని సీబీఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాపింగ్ చేశారని, డీజీపీపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శిం చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాగాంధీని పిలవడంపై రాష్ట్ర బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియా గాంధీయే కారణమని, తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహి స్తున్నపుడు అప్పటి ప్రధాని,పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి సహా అనేక మంది బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో డ్రగ్స్,పేపర్ లీకేజీల, నయిమ్ వ్యవహారం వచ్చినపుడు వాటిని కేసీఆర్ రాజకీయంగా ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదని విమర్శించారు. సోనియాను పిలవడం ఆపి మిగతా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం బయటకు వచ్చిన తరువాత రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కేరళ రాజకీయాల్లో మళ్లీ బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు

- బంగారం తరలిస్తూ పట్టబడ్డ శశిథరూర్ సహాయకుడు
- విచారణకు సహకరిస్తానన్న కాంగ్రెస్ ఎంపీ
- ఘటనపై సీరియస్‌గా తీసుకోవాలన్న బీజేపీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
కేరళ రాజకీయాల్లో మరోసారి బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిపైనే ఈ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ సహాయకుడు బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు చిక్కడం కలకలం రేపుతోంది. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించడంతో కస్టమ్స్ అధికారులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తనిఖీలు చేయగా వారి వద్ద 500 గ్రాములకు పైగా బరువున్న మందపాటి బంగారపు గొలుసును గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.35లక్షలు ఉంటుందని తెలిపారు. దీనికి సరైన పత్రాలు చూపించనందున అధికారులు వారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు ఎంపీ శశిథరూర్ సహాయకుడు శివ కుమార్ ప్రసాద్ అని అధికారులు తెలిపారు. అతడి వద్ద ఏరోడ్రోమ్ ఎంట్రీ పర్మిట్ ఉందని పేర్కొన్నారు. అది ఎంపీ ప్రోటోకాల్ బృందంలో భాగంగా తీసుకున్నాడా? అనే కోణంలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. తాజా పరిణామాలపై శశిథరూర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ధర్మశాలలో ఉండగా ఈ విషయం తెలిసి షాకయ్యా. అతడు గతంలో నా దగ్గర పనిచేశాడు. ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ తీసుకున్న ఆ 72 ఏళ్ల వ్యక్తి తరచూ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నాడు. అందుకే మానవతా దృక్పథంతో పార్ట్ టైం కింద మళ్లీ విధుల్లోకి తీసుకున్నా. ఎయిర్‌పోర్టు ఫెసిలిటేషన్ విషయంలో నాకు అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్నాడు. అయితే ఇలాంటి తప్పులను క్షమించను. ఈ కేసు దర్యాప్తు కోసం అధికారులకు అన్ని విధాలా సహకరిస్తాను. చట్టం తన పని తాను చేసుకుపోతుందని థరూర్ రాసుకొచ్చారు. ఈ వ్యవహారం కేరళ రాజకీయాల్లో దుమారం రేపింది. తాజా ఎన్నికల్లో తిరువనంతపురం నుంచి థరూర్‌పై పోటీ చేసిన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ దీనిపై స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అంతకు ముందు సీఎం సెక్రటరీ బంగారం స్మగ్లింగ్‌లో చిక్కారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సహాయకుడిని అరెస్టు చేశారు. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలైన సీపీఎం, కాంగ్రెస్.. పసిడి అక్రమ రవాణాలోనూ భాగస్వాములయ్యాయి' అని దుయ్యబట్టారు. 2020లో దుబాయ్ నుంచి తిరువనంతపురం వచ్చిన యూఏఈ దౌత్యకార్యాలయ సిబ్బంది బ్యాగుల్లో 30 కిలోల బంగారం బయటపడిన సంగతి తెలిసిందే. ఆ బ్యాగును కేరళ సీఎం పనరయి విజయన్ స్వయంగా నిర్వహించే ఐటీశాఖలో ఓ ప్రాజెక్టులో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసిన స్వప్నా సురేశ్ తెప్పించినట్లు తేలింది. అయితే, ఈ స్మగ్లింగ్ (ఉనీటె ÷ూపబీణఎెతినిణ) వెనుక సీఎం, ఆయన కుటుంబసభ్యులకూ భాగం ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాలను కుదిపేశాయి.

# ఆరోగ్య ధాత్రి



## మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువురు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.
ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, ఫైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

## అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!



న్యూఢిల్లీ ,నేటిధాత్రి:
అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్ధాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.
అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.
అరటి ఆకుల్లో పాలీపెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీపెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

## పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?



పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?

### రోగ నిరోధక శక్తి

పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణ శక్తి

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మం, కేశాల ఆరోగ్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.

## ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్ధాల విషయంలో జాగ్రత్త వహించాలి.
ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.
ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ
శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

## హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!



న్యూఢిల్లీ ,నేటిధాత్రి:
పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.
అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.
స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.

**వెన్న వాడకాన్ని తగ్గించాలి**
**అధికంగా కూరగాయల వాడకం**
**మైదా బదులు గోధుమ పిండితో పావ్స్**
**ఉప్పు వాడకం తగ్గించాలి**
**సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి**

## ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం


న్యూఢిల్లీ,నేటిధాత్రి:
ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.
అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్ధాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్ధాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలెట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..



**ఎగ్స్**
**నట్స్**
**పాలకూర**
**ఉసిరి**
**డైరీ ప్రోడక్ట్స్**

## మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

న్యూఢిల్లీ ,నేటిధాత్రి:
ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్ధాల ఎంపిక సులువవుతుంది.
వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్ధాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.



తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్ధానంలో పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

## లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

న్యూఢిల్లీ ,నేటిధాత్రి:
రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్ధదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.
నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి.
లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్ధాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్




వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

## మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

### ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం ) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.
మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపొరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.
తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం




మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు




నేటిధాత్రి Exclusive

# ‘వె(వే)స్ట్’ అయిపోయింది!

# ‘ఈస్ట్’కొచ్చింది!!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## అసలు రియల్ గుట్టు...ఆంద్రా, తెలంగాణల మధ్య చెరగనున్న హద్దు.

## తెలంగాణ మీద పెత్తనానికి ఈస్ట్ తొలిపొద్దు. వెస్ట్ పెరిగేందుకేమీ లేదా!

- ఎక్కడైనా ఈస్ట్ నుంచి వెస్ట్ కెళ్తారు.
- ఇక్కడ వెస్ట్ నుంచి ఈస్టుకెందుకొస్తున్నారు.
- ఇంతకాలం ఈస్ట్ ఎందుకు పనికి రాలేదు.
- ఇప్పటికిప్పుడు ఈస్ట్‌పై తొందరేమొచ్చింది!
- వెస్ట్ లో స్థలాలు లేవా!
- ఆంధ్రా పెత్తందారుల చేతికి పని పడింది.
- పదేళ్ళు అనుకూలించని కాలం ఇప్పుడు చేతికొచ్చింది.
- మళ్ళీ రియల్‌కు రెక్కలు తొడిగే కాలమొచ్చింది.
- సామాన్యుడి జేబుకు చిల్లుపడే తరణం రానే వచ్చింది.
- వెస్ట్‌లో కొన్న వాడి ఖర్మ కాలింది.
- అమ్ముకున్న వాడి పంట పండింది.
- అక్కడ కొనే దిక్కులేదు...అమ్ముకునే అవకాశం లేదు.
- వ్యాపారం ఆగడం పెద్దలకిష్టం లేదు.
- ఈస్టునుంచి మొదలుపెడితే పోయేదేమీ లేదు.
- లాభమెంతొచ్చినా ఇప్పటికి ఫరవాలేదు.
- ముందు ముందు బండి సాగేందుకు దిగులు లేదు.
- రెండు రాష్ట్రాల మధ్య దూరం తగ్గితే చాలు.
- ఏనాటికైనా కలవాలంటే ఈ పునాదులే మేలు.

హైదరాబాద్, నేటిధాత్రి :

ఆంధ్రా వాళ్ల ఆలోచనలు ఆరు తరాల ముందే పరుగులు పెడతాయని అంటారు. ఇది చాలా మందికి తెలియని విషయం. అందుకే చెన్నై నుంచి తరిమేశారు. చెన్నై మాకే కావాలని ఆనాడు కోరారు. ఇప్పుడు హైదరాబాద్ మాదే అని చెప్పడానికి మరో రంగాన్ని సిద్దం చేసుకుంటున్నారు. దాని పేరే రియల్ ఎస్టేట్..ఈస్టు సిటీ బిల్డప్. అవును...సామాన్యంగా ప్రజలు అంత దూరం ఆలోచించరు. ఎవరికీ తెలియకుండానే ఊడ్చేయాల్సిందంతా ఊడ్చేసుకుంటారు. ఇది గత అనుభవాలు నేర్పుతున్న పాఠం. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు తెలుసుకోవాల్సిన సత్యం. ఇప్పుడు వెస్ట్ పని అయిపోయింది. ఈస్టులో పని మొదలు పెడదామనుకుంటున్నారు. ఈస్ట్ సిటీ డెవలప్ చేయాలనుకుంటున్నారు. అంటే హైదరాబాద్-విజయవాడ మధ్య దూరం తగ్గించాలనుకుంటున్నారు. ఇదీ అసలు రహస్యం. మరి ఈ ఆలోచన గతంలో ఎందుకు చేయలేదన్న సందేహం అందరికీ వస్తుంది. ఆంధ్రా నుంచి ఒకప్పుడు ఎల్‌బినగర్, దిల్‌సుఖ్‌నగర్, కొత్త పేట ఏరియాల్లో చేరిపోయారు. కాని అక్కడ ఉపాది లేదు. సినీ రంగం అక్కడికి చేరుకోలేదు. గత ప్రభుత్వాలు సినీ పరిశ్రమ పెద్దల కోసం ఇచ్చిన స్థలాలు ఇటు వైపు లేవు. పైగా ఇటు వైపు ఉపాది లేదు. గతంలో వున్న పరిశ్రమలన్నీ వెస్ట్‌వైపే వున్నాయి. దాంతో ఆ ప్రాంతాల్లో పాగా వేస్తే అటు ఉపాది లబిస్తుంది. తెలంగాణ ప్రజానీకానికి కొంత దూరంగా వున్నట్లు వుంటుంది. ఎందుకంటే ఆంధ్రా ప్రాంతం వారికి హైదరాబాద్ కావాలి. కాని తెలంగాణ వారితో అంటకాగడం నచ్చదు. పైగా తెలంగాణ మీద పెద్దనం చేయాలంటే దూరంగానే వుండాలి. అందుకే ఎల్‌బినగర్ నుంచి ముందుకు వెళ్లకుండా వెస్ట్ వైపు వచ్చారు. కూకట్ పల్లి నుంచి పటాన్‌చెరు వరకు చేరిపోయారు. ఇప్పుడు అక్కడ నుంచి ఇతర పరిశ్రమలు తరలిపోయాయి. ఒక్క ఐటి మాత్రమే మిగిలింది. ఇంతలో తెలంగాణ వచ్చింది. పెద్ద చిక్కొచ్చి పడింది. తెలంగాణ ఉద్యమం ఎంత ఉదృతంగా సాగినా నల్లగొండ వైపు అంత పెద్దగా ప్రభావం పడలేదు. ఖమ్మంలో ఆ ఆనవాలు కనిపించలేదు. ఎంత బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మణికొండ, షాద్ నగర్‌దాక చేరినా తెలంగాణ, ఆంధ్రా ప్రజల మధ్య విభజన రేఖ అలాగే వుండిపోయింది. తెలంగాన ప్రజలతో మమేకమైపోయేంత సాంస్కృతిక సహజీవనం సాగలేదు. దాంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంత భద్రతగా వున్నా, కొలువులన్నింటిలో సింహభాగంలో వున్నా ఎక్కడో వెలితి వారిలో వుండనేవుంది. అదే ఇప్పుడు ఈస్ట్ సిటీ పేరుతో కొత్త నాటకానికి తెరలేస్తోంది.

నిజానికి కూకట్ పల్లి ప్రాంతాలలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ప్రజలు చేరుకున్న సమయంలో తెలంగాణ ఉద్యమం వస్తుందనిగాని, తెలంగాణ ఆవిర్భవిస్తుందనికాని అంచనాలు లేవు. తెలంగాణలో తెలుగుదేశం బలంగా పాతుకుపోయింది. తెలంగాణ అన్న పదం కూడా వినిపించకుండా చంద్రబాబు చేశాడు. కాంగ్రెస్‌లో పెత్తనమంతా సీమాంధ్రులదే సాగడం వంటి రాజకీయాలు చూసిన వారికి తెలంగాణ వస్తుందన్న నమ్మకం ఏ కోశాన లేదు. తెలంగాణ ఉద్యమం అన్నది నిరంతరం ఎన్ని దశాబ్ధాలు సాగినా నెరవేరని కలగానే మిగిలిపోతుందనుకున్నారు. కాని కాలం తిరబడింది. ఇదిలా వుంటే ఆంధ్రా ప్రాంత వాసులు, వ్యాపారులు, నాయకులంతా వెస్ట్ వైపు రావడంలో మరో కారణం వుంది. మంచీనీటి కొరత. అందులోనూ నల్లగొండ వైపు ఆనుకొని వున్న ప్రాంతాలన్నీ ఆఖరుకు హైదరాబాద్ ఈస్ట్ ప్రాంతాలన్నీ ఫ్లోరైడ్ నిండిన ప్రాంతాలు. ఆ నీళ్లు కూడా ఆంధ్రా ప్రాంత ప్రజలను వెస్ట్ వైపు వెళ్లేలా చేసింది. కాని ఇప్పుడు హైదరాబాదే కాదు, తెలంగాణ మొత్తం నీళ్లకు కొరత లేదు. ఫ్లోరైడ్ జాడ లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం లాంటి జిల్లాల్లో ఫ్లోరైడ్ సమస్య వుంది. కాని తెలంగాణలో ఫ్లోరైడ్ భూతం పారిపోయింది. దానికి తోడు మళ్లీ సమైక్య రాగం అందుకునేందుకు మరో తరం సిద్దమయ్యేందుకు తెరమీదకు వచ్చిందే ఈస్ట్ సిటీ. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ తెలుగుదేశం అదికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయన్న బలమైన ప్రచారం సాగడంతో ఆంధ్రా రియలెస్టేట్ వ్యాపారులకు ధైర్యమొచ్చింది. మళ్లీ తమ వ్యాపారాలకు ఢోకాలేదన్న బలం ఏర్పడింది. అటు స్వామి కార్యం, ఇటు స్వకార్యం రెండూ నెరవేరే అవకాశం వుంటుంది. నల్లగొండకు చెందిన నేతల చూపు కూడా ఆంధ్రావైపే వుంటుంది. నిజానికి అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఎంచుకొని గుంటూరు..విజయవాడల మధ్య రాజధానితో ఆ రెండు జిల్లాలు కలిస్తే హైదరాబాద్ కంటే పెద్ద రాజదాని అవుతుందని అనుకున్నారు. కాని జరగలేదు. ఇక ఇప్పుడు అది సాధ్యం కాదు. హైదరాబాద్ ఇంతలా అభివృద్ది జరుగుతుందని ఏ అంధ్రా నాయకుడు కలగనలేదు. అసలు తెలంగాణ విఫల రాష్ట్రంగా చూపించాలని అనేక సార్లు ప్రయత్నాలు చేశారు. కాని కుదరలేదు. అమరావతి అభివృద్ది ముందట పడలేదు. జగన్ వచ్చి అమరావతిని ముట్టుకోలేదు. ఆయన విశాఖ వైపు చూశారు. విశాఖ రాజధాని జనానికి పెద్దగా నచ్చలేదు. తిరుపతి నుంచి విశాఖ వెళ్లాలంటే సాధ్యం కూడా కాదు. అందుకే మళ్లీ చంద్రబాబు వస్తే, అమరావతి తెరమీదకు వస్తుంది. విజయవాడ..గుంటూరుకు పూర్వ వైభవం వస్తుందని అనుకున్నారు. ఇప్పుడు ఆలోచన కూడా పక్కన పెట్టి విజయవాడను పెంచుకుంటూ పోతే కోదాడ దాక లాక్కొస్తే చాలు, రెండు రాష్ట్రాల మధ్య దూరం తగ్గుతుంది. అగాధం కూడా పూడుకుపోతుంది. అందుకు ఈస్ట్ సిటీ అభివృద్ది నమూనాతో అడుగులు వేస్తే ఈ తరంలోనే రెండు రాష్ట్రాల మధ్య కలయికకు దారి పడినట్లే అంటున్నారు.

ఎలాగూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మార్కు పాలన సాగాలనుకుంటున్నారు. అన్నీ ప్రత్యేకతలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఎన్నికలకు ముందే ఈ విషయం స్పష్టంగాచెప్పారు. తాము అధికారంలోకి వస్తే ఈస్ట్‌వైపు 50వేల ఎకరాలు సేకరించి కొత్త నగరాన్ని నిర్మాణం చేస్తామన్నారు. అంటే ఆయన పాలనలో కొత్త నగరంతోపాటు, తెలంగాణకు చెందిన కొత్త పాలనా కేంద్రాలు కూడా వచ్చే అవకాశం వుంది. అంటే భవిష్యత్తులో శీఘ్రంగా ఈస్ట్ సిటీ విస్తరిస్తే కొత్త అసెంబ్లీ భవనం నిర్మాణంలోకి రావొచ్చు. అది ఈస్ట్‌సిటీలో నిర్మానం జరగొచ్చు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లు సెక్రెటెరియేట్‌ను కూడా ఈస్ట్ సిటీ వైపు తరలించి అక్కడ కూడ మరో సచివాలయం నిర్మాణం జరగొచ్చు. తమిళనాడులో కరుణానిది నిర్మాణం చేసిన సెక్రెటెరియేట్‌ను జయలలిత ఆసుపత్రిని చేసిన సందర్భం చూశాం. ఇక్కడ కూడ నిమ్స్‌కు మరో ప్రత్నాయంగా పెద్ద ఆసుపత్రి భవనంగా ప్రస్తుత సెక్రెటెరియేట్‌ను వినిగించుకోవచ్చు. లేకుంటే ప్రస్తుతం బీబీనగర్‌లో వున్న నిమ్స్‌కు, పంజాగుట్టలో వున్న నిమ్స్‌ను అక్కడికి తరలించే అవకాశం ఏర్పడొచ్చు. ఇలా ఈస్ట్‌ను పెంచితే పదేళ్లలో మరో నగరం రూపుదిద్దుకోవచ్చు. అప్పుడు సమైక్య భావనలు మళ్లీ చిగురింపజేయొచ్చు. రియల్ దందాలో నయా స్కెచ్ అన్న సంకేతాలు అందుతున్నాయి. అందుకే తెలంగాణకు చెందని మేదావులు ముందే హెచ్చరిస్తున్నారు. మరి పెరిగిన వెస్ట్ సిటీ వేస్టేనా? అంటున్నారు. ఎందుకుంటే వెస్ట్ సిటీని ఎంత పెంచినా అక్కడ సమైక్య భావనలు చిగురింపజేయడం అసాధ్యం. ఉమ్మడి రాష్ట్రంలో ఎండిపోయిన పాలమూరుకు ఆ ఆశలు లేవు. సమైక్య బావనలు పెంచినా తెలంగాణ భావనను తప్పించలేరు. నైజాం కాలంలో గాని, తర్వాత మలి దశ తెలంగాణ ఉద్యమంలోగాని పాలమూరు పాత్ర గొప్పది. సురవరం సుదాకర్ రెడ్డి నుంచి మొదలు, అనేక మంది వైతాళికులు పాలమూరు నుంచే వచ్చారు. తెలంగాణ సాహిత్యానికి,ఉద్యమ రూపకల్పనకు పాలమూరు వేదికయ్యింది. ఆంధ్రాకు దూరంగానే వుంది. అందువల్ల వెస్ట్‌లో సమైక్య భావనలు పురుడు పోసుకోవడం కల్ల. ఈస్ట్‌లో ఇప్పుడు కాకపోయినా మరి కొంత కాలమైనా రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య దూరం తగ్గితే కలవాలన్న కోరిక కలగొచ్చు. మళ్లీ తెలుగు జాతి మనది అని పాడుకోవచ్చు. అందుకే ఇప్పటినుంచి ఈస్ట్ సిటీకి పరుదు పోయొచ్చు...ఇదీ మ్యాటర్...

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999